# T-SAT టైమ్స్

E-Magazine from T-SAT NETWORK

జనవరి 2026

Vol. VIII, Issue 10










**విద్యాభివృద్ధికి అధికారులంతా కృషి చేయాలి: డా. యోగితా రాణా ఐఏఎస్**










**టి-సాట్ అందిస్తున్న ఉద్యోగ సమాచారంతో..**

**టి-సాట్ గతవార ప్రసార విశేషాలు మళ్ళీ మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...**

టైమ్స్
E-Magazine from T-SAT NETWORK



**TSAT.TV**
**JANUARY 2026**
Vol. VIII, Issue 10
**http:softnet.telangana.gov.in**

## ఇ-మ్యాగజైన్



అహింసావాదంతో కాకుండా సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యాన్ని సంపాదించవచ్చని నమ్మి ఆచరణలో పెట్టిన నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్. మీ రక్తాన్ని ధారపోయండి... మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తానన్నది బోస్ నినాదం. స్వతంత్ర దేశంగా అవతరించడానికీ, మనడానికీ భారత దేశానికి ఇతర దేశాల సహకారం, దౌత్య సమర్థన, ప్రత్యేక సైన్యం ఉండాలని గ్రహించాడు. జపాను ప్రభుత్వం అందించిన సైనిక, ఆర్థిక, దౌత్య సహకారాలతో ఆజాద్ హింద్ సైన్యాన్ని ఏర్పరచాడు. విధివశాత్తు 1945లో ఆగస్ట్ 18న తైపీలో జరిగిన విమాన ప్రమాదంలో అనూహ్య రీతిలో మరణించినట్లు భావిస్తున్నారు. నేతాజీ జయంతిని పరాక్రమ్ దివస్‌గా ఏటా జనవరి 23న జరుపుకోవాలని భారత ప్రభుత్వం ప్రకటించింది. నేతాజీ సేవలను తరతరాలకు చాటేందుకు ఇండియా గేట్ వద్ద 28 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణాలోని ఖమ్మం జిల్లాకు చెందిన 280 మెట్రిక్ టన్నుల బరువున్న ఏకశిలా గ్రానైట్ బ్లాక్ నుంచి చెక్కబడిన ఈ విగ్రహం మైసూర్‌కు చెందిన శిల్పి అరుణ్ యోగిరాజ్ నేతృత్వంలో తయారైంది. ఖమ్మం నుంచి న్యూఢిల్లీ వరకు 1665 కిలోమీటర్ల దూరం ఈ ఏకశిలను తరలించేందుకు 140 చక్రాలతో 100 అడుగుల పొడవున్న ట్రక్కును ప్రత్యేకంగా రూపొందించడం మరీ విశేషం.

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*


- విద్యాభివృద్ధికి అధికారులంతా కృషి చేయాలి: డా. యోగితా రాణా, ఐఎఎస్
- ఇసిసిఇ డే కార్యకలాపాలు: ప్రత్యేక ప్రత్యక్ష కార్యక్రమం
- సమగ్ర శిక్ష: విద్యా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన
- ఎప్‌సెట్ 2026: టి-సాట్ ప్రత్యేక అవగాహన తరగతులు
- ఎస్సెస్సీ పోలీస్ కానిస్టేబుల్ జనరల్ డ్యూటీ పరీక్షలపై శిక్షణ
- జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: అవగాహన పాఠాలు
- కరంట్ అఫైర్స్: డిశంబర్ 2025 తెలంగాణ అంశాలు
- నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ నోటిఫికేషన్ల సమాచారం
- ఆరోగ్యమిత్ర: అమ్మ ఆరోగ్యం కోసం? ప్రత్యక్ష కార్యక్రమం
- లక్ష్య సాధనకు స్పష్టమైన ప్రణాళిక అవసరం: సైకాలజిస్ట్ నెహ్రూ
- రైతుమిత్ర: లాభసాటిగా పుట్టగొడుగుల పెంపకం - సూచనలు
- టి-సాట్ నెట్వర్క్ ప్రసారం చేస్తున్న వచ్చే వారం కార్యక్రమాలు


### విద్యాభివృద్ధికి అధికారులంతా కృషి చేయాలి: డా. యోగితా రాణా, ఐఎఎస్



ప్రతీ ఒక్క విద్యార్థిలో విద్యా నైపుణ్యాలను మెరుగుపరచే బాధ్యతను విద్యాధికారులు తీసుకోవాలని రాష్ట్ర విద్యా శాఖ సెక్రటరీ డా. యోగితా రాణా, ఐఎఎస్ అన్నారు. టి-సాట్ వేదికగా రాష్ట్ర విద్యా శాఖ "ఫౌండేషన్ లెర్నింగ్ స్టడీ" అనే అంశంపై నిర్వహించిన ప్రత్యక్ష కార్యక్రమంలో డా. యోగితా రాణా మాట్లాడుతూ విద్యార్థులలోని అభిజ్ఞా వైరుధ్యాలను బయటకు తీయవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రాథమిక అభ్యాస అధ్యయనం ప్రాధాన్యతను వివరిస్తూ విద్యాధికారులు చేయవలసిన ప్రణాళికలను, కర్తవ్యాలను సూచించారు. విద్యా శాఖ సంచాలకులు డా. ఇ. నవీన్ నికోలస్, ఐఎఎస్ మాట్లాడుతూ ఒకటి నుండి ఐదవ తరగతుల వారికి ప్రతీ సబ్జెక్టును బోధించడానికి తొంబై నిమిషాలకు వ్యవధిని పెంచడం జరిగిందన్నారు. జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి ఆధ్వర్యంలో మార్చి నెలలో జరగబోయే ఫౌండేషన్

## TG EAPCET

జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, హైదరాబాద్ ఆధ్వర్యంలో తెలంగాణ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ అండ్

Continued on page 03

## SSP

స్టాఫ్ సెలెక్షన్ కమీషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కానిస్టేబుల్ జనరల్ డ్యూటీ పోటీ పరీక్షలకు సంబంధించి

Continued on page 04

## GENREAL STUDIES

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే పోటీ పరీక్షలకు సన్నద్ధం అయే ఔత్సాహిక అభ్యర్థుల సౌలభ్యం కోసం టి-సాట్ నిపుణుల

Continued on Page 05

## AROGYAMITHRA

తల్లి ఆరోగ్యం బాగులేకపోతే ఆ ప్రభావం బిడ్డపైన పడుతుందని గైనకాలజిక్ ఆంకాలజిస్ట్ డా. సాయి లక్ష్మి డయానా అన్నారు.

Continued on page 09

## RAITHUMITHRA

తెలంగాణలో ఉన్న వాతావరణానికి అనుకూలంగా పుట్టగొడుగుల పెంపకానికి కావాల్సిన యాజమాన్య పద్ధతులను వ్యవసాయ

Continued on page 10

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

లెర్నింగ్ స్టడీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, అందుకోసం మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ అండ్ ప్రైమరీ స్కూల్స్ హెడ్మాస్టర్లు కూడా సహాయపడాలన్నారు. ఇందులో ఎస్‌సిఈఆర్‌టి, ఉప సంచాలకులు రాజేష్, ఎస్‌సిఈఆర్‌టి సభ్యులు కె. శ్రీధరా చార్యులు, మండల విద్యాధికారులు పి.వెంకటేశ్వర్లు, రామారావులు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు శైలాకుమారి, పి. హరిత పాల్గొన్నారు

## ఇసిసిఇ డే కార్యకలాపాలు: ప్రత్యేక ప్రత్యక్ష కార్యక్రమం



మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇసిసిఇ డే దిశా నిర్దేశ కార్యక్రమం టి-సాట్ వేదికగా ప్రసారమైంది. ఈ నేపథ్యంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సభ్యులు, బి. కరుణ శ్రీ మాట్లాడుతూ ఆదర్షిలా అండ్ ఎన్సీఈఆర్టీ గైడ్ లైన్స్ ఆధారంగా అభివృద్ధిపరచిన ప్రియదర్శిని పాఠ్యాంశ పుస్తకాలపై దిశా నిర్దేశం చేయడానికి, ఇసిసిఇ డే కార్యకలాపాలపై అవగాహన కల్పించడానికి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. అజీమ్ ప్రేమ్జి ఫౌండేషన్ సభ్యులు ఆర్. సుజాత మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్యా కరదీపికలో నూతనంగా జతచేసిన పాఠ్యాంశాలను ఏ విధంగా అభ్యాసం చేయించాలో వివరించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ విస్తరణాధికారి జి. విజయలక్ష్మి ఫిబ్రవరి మాసంలో చేయాల్సిన ఇసిసిఇ డే కార్యకలాపాల గురించి వివరించారు. పిల్లల్లో ఉత్సుకత కలిగేలా చిన్న చిన్న జింగిల్స్ రూపంలో చిట్టి పొట్టి కథలను వినిపించగలిగితే వారిలో ఆసక్తి కలుగుతుందని రిలయన్స్ ఫౌండేషన్ సభ్యులు ఎమ్. సాయ్ ప్రవీణ్ అన్నారు.

## చరిత్రలో ఈ రోజు జనవరి 19

- కాశ్మీరీ పండిట్ల వలస దినం – 1990
- ఇ. బాలానందన్ (మాజీ సిపిఐ (ఎం) పొలిట్‌బ్యూరో సభ్యుడు) మరణం – 2009
- భారత తత్వవేత్త దేవేంద్రనాథ్ ఠాగూర్ మరణం – 1905
- ద్విజేంద్రనాథ్ ఠాగూర్ (కవి, పాటల స్వరకర్త, తత్వవేత్త, గణిత శాస్త్రజ్ఞుడు) మరణం – 1926
- ప్రఖ్యాత శాస్త్రవేత్త. ఆవిరి యంత్రంతో ప్రాముఖ్యత పొందిన జేమ్స్ వాట్ జననం – 1736
- ఐక్యరాజ్య సమితి మాజీ ప్రధాన కార్యదర్శి జేవియర్ పెరేజ్ డిక్యుల్లర్ జననం - 1920


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## సమగ్ర శిక్ష: విద్యా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు



పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో టి-సాట్ వేదికగా విద్యా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ప్రసారమవుతున్న సంగతి తెలిసిందే. ఈ వారం కార్యక్రమాలలో భాగంగా పదవ తరగతి గణితం, ఎనిమిదగ తరగతి జీవశాస్త్ర పాఠ్యాంశాలను ఏ విధంగా బోధించాలి, విద్యార్థులు అభ్యసనం చేయాల్సిన ముఖ్యాంశాలను ఎస్‌సిఈఆర్‌టి నిపుణులు వివరించారు. బుధవారం "డిజిటల్ లిటరసీ, ఎఐ పాఠ్య ప్రణాళిక పాఠ్య పుస్తకం" అనే అంశంపై ఎస్‌సిఈఆర్‌టి నిపుణులు సమీక్ష జరిపారు. ఇందులో డిజిటల్ అక్షరాశ్యత బోధనలో ఎఐ ని ఎలా అనుసంధానం చేయవచ్చో, ఏ మేరకు లబ్ధి చేకూరుతుందో వివరించారు. ప్రతీ నాల్గవ శనివారం స్కూల్స్ లో జరుపుకునే బ్యాగ్ లెస్ డే ప్రాముఖ్యతను గురువారం నాటి కార్యక్రమంలో వివరించారు. ఆరోజు పాఠ్య పుస్తకాలతో పనిలేకుండా కల్చరల్ ప్రోగ్రామ్స్, మ్యూజిక్, ఇతర వినోద కార్యక్రమాలలో విద్యార్థులు నిమగ్నమయేలా కార్యక్రమాలను రూపొందిస్తారు.

| SCHOOL EDUCATION DEPARTMENT |
|---|
| A Session on Maths Subject For 10th Class \| SCERT \| School Education Department \| T-SAT |
| Academic Reinforcement For 8th Class - Biology \| SCERT \| School Education Department \| T-SAT |
| A Book on Digital Literacy AI Curriculum \| SCERT \| School Education Department \| T-SAT |
| No Bag Day Activities - Primary \| SCERT \| School Education Department \| T-SAT |

## ఎప్‌సెట్ 2026: టి-సాట్ ప్రత్యేక అవగాహన తరగతులు



జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, హైదరాబాద్ ఆధ్వర్యంలో తెలంగాణ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ ఎంట్రెన్స్ టెస్ట్ 2026 "ఎప్‌సెట్" జరుగుతున్న సంగతి తెలిసిందే. ఎంట్రెన్స్ టెస్ట్ కు సన్నద్ధం అవుతున్న ఔత్సాహిక అభ్యర్థులను దృష్టిలో పెట్టుకుని టి-సాట్ జనవరి 12 నుంచి మే 3వ తేదీ వరకు సుమారు 450 అవగాహన తరగతులను ప్రసారం చేస్తుంది. ప్రతీ రోజు నిపుణ, విద్య ఛానళ్ళలో రెండేసి పాఠ్యాంశాలు, గంట చొప్పున ప్రసారం చేస్తున్న అవగాహన తరగతులను వీక్షించి తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోగలరు. గత వారం నిపుణ ఛానల్ లో మ్యాథ్స్ 1, ఫిజిక్స్ పాఠ్యాంశాలు, విద్య ఛానల్ లో మ్యాథ్స్ అండ్ కెమిస్ట్రీ పాఠ్యాంశాలను నిపుణులు వివరించారు.

## ఎస్సెస్సీ పోలీస్ కానిస్టేబుల్ జనరల్ డ్యూటీ పరీక్షలపై శిక్షణ




స్టాఫ్ సెలెక్షన్ కమీషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కానిస్టేబుల్ జనరల్ డ్యూటీ పోటీ పరీక్షలకు సంబంధించి అవగాహన కార్యక్రమాలను టి-సాట్ ప్రసారం చేస్తోంది. ప్రతీ రోజు సాయంత్రం ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు నిపుణ ఛానల్ లో, ఉదయం ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు విద్య ఛానల్ లో ప్రసారమైన గత వారం క్లాసులను పరిశీలిద్దాం. ఇండియన్ ఎకానమీ సబ్జెక్టులో అగ్రికల్చర్ సెక్టార్, భారతదేశ జనాభా, ఆర్థిక వ్యవస్థ, ద్రవ్యోల్బణం పాఠాలను నిపుణులు బోధించారు. జనరల్ నాలెడ్జ్ కు సంబంధించి జియోగ్రాఫికల్ ఇండికేషన్స్, గవర్నమెంట్ స్కీమ్స్, సరస్సులు, అవార్డులు, వర్బల్ రీజనింగులో బ్లడ్ రిలేషన్స్, డాటా సఫిషియన్సీ, పజిల్ టెస్ట్, మిస్సింగ్ క్యారక్టర్స్ మొదలైన పాఠాలు ప్రసారమయ్యాయి. ఇండియన్ హిస్టరీలో గుప్త సామ్రాజ్యం, రాష్ట్రకూటులు, నవీణ చాళుక్యులు మొదలైన పాఠాలు ప్రసారమయ్యాయి.

"ఆరోగ్యవంతమైన శరీరంలో ఆరోగ్యవంతమైన మనస్సును సృష్టించడమే విద్య" – అరిస్టాటిల్


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# STAFF SELECTION COMMISSION

| |
|---|
| SSC GD \| Competitive General English - Conjunction \| T-SAT |
| SSC GD \| International Relations : Other Countries (INDIA - UK) \| T-SAT |
| SSC GD\| Quantitative Aptitude :Triangles & It's Various Kinds of Centres - Bisector & Incentre (P-3) |
| SSC GD \| Statistics - Introduction to Statistics (Part-3) \| T-SAT |
| SSC GD \| Competitive General English - Articles \| T-SAT |
| SSC GD \| International Relations : UNO and its organs (P-1) \| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude - Triangles & It's Various Kinds of Centres - Median & Centroid (P-4) |
| SSC GD \| Statistics - Measures Of Central Tendency (Part-1) \| T-SAT |
| SSC GD \| Competitive General English - Verb Agreement \| T-SAT |
| SSC GD \| International Relations : UNO and its Organs (Part - 2) \| T-SAT |
| SSC GD \| Q.A - Triangles & It's Various Kinds of Centres - Altitude & Orthocentre (P-5) |
| SSC GD \| Statistics - Measures Of Central Tendency (Part-2) \| T-SAT |
| SSC GD \| Competitive General English - Fill In The Blanks (Part-1) \| T-SAT |
| SSC GD \| International Relations : UNO and its Organs (Part - 3) \| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude - Geometry - Lines , Angles & Polygons (Part-1) |
| SSC GD \| Statistics - Measures Of Central Tendency (Part-3) \| T-SAT |
| SSC GD \| Competitive General English - Fill In The Blanks (Part-2) \| T-SAT |
| SSC GD \| International Relations : G 7 and G 21\| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude - Geometry - Lines , Angles & Polygons (Part-2) \| T-SAT |
| SSC GD \| Competitive General English - Spotting Errors \| T-SAT |
| SSC GD \| International Relations : QUAD Group \| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude - Data Sufficiency \| T-SAT |
| SSC GD \| Statistics - Measures Of Dispersion (Part-2) \| T-SAT |
| SSC GD \| Statistics - Measures Of Dispersion (Part-1) \| T-SAT |
| SSC GD \| Competitive General English - Idioms And Phrases (PART-1) \| T-SAT |
| SSC GD \| International Relations - OPEC (Organization of the Petroleum Exporting Countries) \| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude - Data Interpretation Concepts \| T-SAT |
| SSC GD \| Statistics - Measures Of Dispersion (Part-3) \| T-SAT |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: అవగాహన పాఠాలు




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే పోటీ పరీక్షలకు సన్నద్ధం అయే ఔత్సాహిక అభ్యర్థుల సౌలభ్యం కోసం టి-సాట్ నిపుణుల ఆధ్వర్యంలో రూపొందించి ప్రసారం చేస్తున్న శిక్షణా కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తోంది. క్రితం వారం ప్రసరమైన క్లాసులను సమీక్షిద్దాం. పబ్లిక్ పాలసీలో ప్రభుత్వ విధానాల తయారీ, అమలు, ప్రతిస్పందన, సామాజిక పరిస్థితులు, ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం మొదలైనవి ప్రసారమయినాయి. ఇండియన్ మిడీవల్ హిస్టరీలో ఢిల్లీ సుల్తానులు, భక్తి సూఫీ ఉద్యమాలు, మొఘల్ సామ్రాజ్యం పాఠాలను నిపుణులు బోధించారు. తెలంగాణ జాగ్రఫీలో పరిశ్రమలు అండ్ సేవారంగం, ట్రాన్స్పోర్ట్, తెలంగాణ జనాభా, సౌర వ్యవస్థ పాఠాలు ప్రసారమయ్యాయి. తెలంగాణ ఎకానమీలో ఇండస్ట్రీస్, సర్వీస్ సెక్టార్, తెలంగాణ పాలసీలు, అంతర్జాతీయ సంబంధాలలో భాగంగా ఇండియా-చైనా సంబంధాలు ప్రసారమయ్యాయి.

| GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS |
|---|
| Governance (Public Administration)- వికేంద్రీకరణ & స్థానిక పాలన (Part-5)\| General Science for all CE |
| Indian History (Medieval) - ఢిల్లీ సుల్తానులు - తుగ్లక్ వంశం (పార్ట్-1) \| General Studies for All CE |
| Telangana Geography - తెలంగాణ పరిశ్రమలు మరియు సేవారంగం (పార్ట్ -1) \| General Studies for All CE |
| Indian Geography- Industries (పరిశ్రమలు)(Part-4) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian History (Medieval) - ఢిల్లీ సుల్తానులు - తుగ్లక్ వంశం (పార్ట్-2) \| General Studies for All CE |
| Telangana Geography - తెలంగాణ పరిశ్రమలు మరియు సేవారంగం (పార్ట్ -2) \| General Studies for All CE |
| Indian Geography- Industries (పరిశ్రమలు)(Part-5) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Public Policy - ప్రభుత్వ విధానాల తయారీ, విధాన ప్రక్రియ \| General Science for all CE \| T-SAT |
| Public Policy - ప్రభుత్వ విధానం అమలు - ఆచరణ \| General Science for all CE \| T-SAT |
| Indian History (Medieval India) -Delhi Sultanulu - Lodi Vamsham \| General Studies for All CE \| T-SAT |
| Telangana Geography - Telangana Tourism Sector (పర్యాటక రంగం) \| General Studies for All CE \| T-SAT |
| Telangana Economy - Service Sector (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Governance (Public Administration) - సామాజిక పరిస్థితులు \| GS for all CE \| T-SAT |
| Indian History (Medieval India) - Bhakthi - Sufi udyamalu (Part-2) \| GS for all CE \| T-SAT |
| Public Policy - విధాన మూల్యాంకనం - ఫీడ్ బ్యాక్ \| General Science for all CE \| T-SAT |
| Indian History (Medieval India) - Bhakthi - Sufi udyamalu (Part-1) \| GS for all CE \| T-SAT |
| Telangana Geography - Transport (తెలంగాణ రవాణా వ్యవస్థ) (Part-1) \| General Studies for All CE \| TSAT |
| Telangana Economy - Service Sector (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Governance (Public Administration) - ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యాలు ( పార్ట్-1) \| GS for all CE |

"మనస్సును నియంత్రించడమే విద్య" – ఎమర్సన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| Indian History (Medieval India) - Bhakthi - Sufi udyamalu (Part-2) \| GS for all CE \| T-SAT |
| Public Policy - విధాన ముల్యాంకనం - ఫీడ్ బ్యాక్ \| General Science for all CE \| T-SAT |
| Indian History (Medieval India) - Bhakthi - Sufi udyamalu (Part-1) \| GS for all CE \| T-SAT |
| Telangana Geography - Transport (తెలంగాణ రవాణా వ్యవస్థ) (Part-1) \| General Studies for All CE \| TSAT |
| Telangana Economy - Service Sector (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Governance (Public Administration) - ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యాలు ( పార్ట్-1) \| GS for all CE |
| Indian History (Medieval India) – Mughal Samrajyam (Part-1) \| GS for all CE \| T-SAT |
| Telangana Geography - Telangana Population \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Economy - Telangana Policies (తెలంగాణ విధానాలు) \|General Studies for All Competitive Exams |
| World Geography - Solar System (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian History (Medieval India) – Mughal Samrajyam (Part-2) \| GS for all CE \| T-SAT |
| Pure Maths - Applications of Trigonometry (Part-1) \|\| General Studies for All Competitive Exams |

## చరిత్రలో ఈ రోజు జనవరి 20


- ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్ మరణం – 1988
- భోగేంద్ర ఝా మరణం (ప్రముఖ కమ్యూనిస్ట్ నాయకుడు మరియు మధుబని నుండి ఐదుసార్లు ఎంపి) – 2009
- ఆర్. ఎన్. కావో, న్యూఢిల్లీ లో వృద్ధాప్యానికి చెందిన రా వ్యవస్థాపక-చీఫ్. (మరణం) – 2002
- తెలుగు సినిమా కథానాయకుడు కృష్ణంరాజు పుట్టినరోజు – 1940
- తెలుగు సినిమా నటుడు నరేష్ పుట్టినరోజు – 1960


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## చరిత్రలో ఈ రోజు జనవరి 21

- వామన్ మల్హర్ జోషి జన్మదినం (మరాఠీ రచయిత) – 1882
- మణిపూర్ రాష్ట్ర ఏర్పాటు దినం – 1972
- మేఘాలయ రాష్ట్ర ఏర్పాటు రోజు – 1972
- త్రిపుర రాష్ట్ర ఏర్పాటు రోజు – 1972
- జాతీయ కౌగిలింత రోజు
- తెలుగు సినిమా దర్శకుడు ఇ.వి.వి.సత్యనారాయణ మరణం – 2011

## కరంట్ అఫైర్స్: డిశంబర్ 2025 తెలంగాణ అంశాలు




వివిధ ఉద్యోగ పోటీలకు సన్నద్ధం అవుతున్న ఔత్సాహిక యువతకు కరంట్ అఫైర్స్ ను అందించాలనే ఉద్దేశ్యంతో టి-సాట్ నెట్వర్క్ డిశంబర్ 2025 లో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ప్రాంతీయ అంశాలు, రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యమైన సంఘటనల్ని సవివరంగా తెలియజేసింది. ఇందులో ప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయలతో స్టార్టప్ ఫండ్ వివరాలు, గుంతకల్లులోని డీజిల్ ట్రాక్షన్ ట్రైనింగ్ సెంటర్ కు లభించిన జాతీయ అవార్డు వివరాలు తెలుసుకోవచ్చు. అలాగే సూర్యఘర్ రూఫ్ టాప్ లో హైదరాబాద్ నాలుగవ స్థానం లభించిందని, ప్రపంచ స్టార్ ఫుట్ బాలర్ లియోనెల్ మెస్సీ హైదరాబాద్ పర్యటన, గ్లోబల్ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఏర్పాటు, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 వివరాలు సమగ్రంగా తెలియజేయడం జరిగింది.

## చరిత్రలో ఈ రోజు జనవరి 22

- ఆంధ్ర పితామహ గా పేరుగాంచిన మాడపాటి హనుమంతరావు జననం – 1885
- ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు అయ్యదేవర కాళేశ్వరరావు జననం – 1882
- తెలుగులో వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి మరణం – 1940
- స్వామి రామానంద తీర్థ మరణం – 1972
- జ్ఞానేశ్వర్ మిశ్రా మరణ వార్షికోత్సవం (సోషలిస్ట్ నాయకుడు మరియు కేంద్ర మాజీ మంత్రి) – 2010
- దిలీప్ కుమార్ రాయ్ (సంగీతకారుడు) పుట్టినరోజు – 1897
- పాండురంగ్ సదాశివ్ ఖాన్ఖోజే (పండితుడు, వ్యవసాయ శాస్త్రవేత్త) మరణం – 1967

"వివిధ శక్తుల సమ్మేళనాభివృద్ధి కోసం క్రమశిక్షణ ద్వారా ప్రభావితం చేయడమే విద్య" – రెడెన్


Continuation...

# నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ నోటిఫికేషన్ల సమాచారం

## ఉద్యోగాలు :

- పుదుచ్చేరి - జవహర్ లాల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎద్యుకేషన్ అండ్ రిసెర్చ్ లో సీనియర్ రెసిడెంట్ పోస్టులు
- బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో అప్రెంటిస్ పోస్టులు
- ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో రిసెర్చ్ సైంటిస్ట్ పోస్టులు
- ముంబై – ఇండియన్ ఎగ్జిమ్ బ్యాంక్ లో మేనేజ్ మెంట్ ట్రెయినీ పోస్టులు
- వరంగల్ - నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ప్రాజెక్ట్ అసిస్టెంట్ పోస్టులు
- ముంబై – ఇండియన్ ఎగ్జిమ్ బ్యాంక్ లో డిప్యూటీ మేనేజర్ పోస్టులు
- నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ లో డెవలప్మెంట్ అసిస్టెంట్ పోస్టులు
- ఇండియన్ నేవీ అకాడమీ-షార్ట్ సర్వీస్ కమిషన్ లో ఆఫీసర్ పోస్టులు
- ఇండియన్ ఆర్మీ-షార్ట్ సర్వీస్ కమిషన్(టెక్)లో ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ కోర్సులో పోస్టులు
- రైల్వే రిక్రూట్ మెంట్ సెల్ – సౌత్ ఈస్ట్రన్ రైల్వే స్పోర్ట్స్ కోటాలో గ్రూప్-సి పోస్టులు
- ఒడిషా(భువనేశ్వర్) – నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్ లో గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ట్రైనీ పోస్టులు
- న్యూడిల్లీ – ఇండియన్ రెన్యుబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ ఏజెన్సీ లిమిటెడ్ లో అప్రెంటిస్ పోస్టులు
- కేరళ పాలక్కాడ్ – ఇన్ స్ట్రుమెంటేషన్ లిమిటెడ్ లో అప్రెంటిస్ పోస్టులు
- సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియాలో లా క్లర్క్ కమ్ రీసెర్చ్ అసోసియేట్ పోస్టులు
- తెలంగాణ జిల్లా కోర్టులల్లో ఆఫీస్ సబార్డినేట్, జూనియర్ అసిస్టెంట్, ప్రాసెస్ సర్వర్, కాపిస్ట్, ఫీల్డ్ అసిస్టెంట్, ఎగ్జామినర్, టైపిస్ట్, రికార్డ్ అసిస్టెంట్, స్టెనోగ్రాఫర్ గ్రేడ్-3 పోస్టులు
- సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టులు
- హైదరాబాద్ – ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీ రాజ్ లో సీనియర్ కెపాసిటీ బిల్డింగ్ కన్సల్టెంట్, కెపాసిటీ బిల్డింగ్ కన్సల్టెంట్ పోస్టులు
- స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ కోచ్ పోస్టులు

"ఓటమి ఎరుగని వ్యక్తివి కావడం కన్న, విలువలకు ప్రాధాన్యమిచ్చే వ్యక్తివి కావడానికి ప్రయత్నించు" - ఆల్బర్ట్ ఐనిస్టీన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## ప్రవేశాలు:

- సినిమాలో విద్యకు సంబంధించి దేశంలోనే రెండో ప్రముఖ విద్యా సంస్థ సత్యజిత్ రే ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్స్టిట్యూట్ లో మాస్టర్ డిగ్రీ ప్రవేశాలు

### ఆరోగ్యమిత్ర: అమ్మ ఆరోగ్యం కోసం? ప్రత్యక్ష కార్యక్రమం




తల్లి ఆరోగ్యం బాగులేకపోతే ఆ ప్రభావం బిడ్డపైన పడుతుందని గైనకాలజిక్ ఆంకాలజిస్ట్ డా. సాయి లక్ష్మి డయానా అన్నారు. ఆరోగ్యమిత్ర కార్యక్రమంలో "అమ్మ ఆరోగ్యం కోసం?" అనే అంశంపై డా. సాయి మాట్లాడుతూ ప్రెగ్నెన్సీ అయిన ఆరు నెలల ముందు నుంచే తల్లి తన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. మరో పీడియాస్ట్రిషన్ అండ్ నియోనాటాలజిస్ట్ డా. శర్మిలా పెండ్యాల మాట్లాడుతూ గర్భం ధరించిన తల్లితో పాటు భర్త మరియు వారిద్దరి కుటుంబ నేపథ్యం కూడా పుట్టబోయే పిల్లలపై ఆధారపడి ఉంటుందని అన్నారు. ముఖ్యంగా జనవరి 23వ తేదీన జరుపుకునే మాతృ ఆరోగ్య దినోత్సవ ప్రాముఖ్యాన్ని వివరించారు. ఆరోగ్యవంతమైన బిడ్డ పుట్టాలంటే ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించాలని అన్నారు. డా. సాయి లక్ష్మి మాట్లాడుతూ మేనరికం వివాహాలు చేసుకునేటప్పుడు కుటుంబ చరిత్రను పరిశీలించవలసి ఉంటుందని అన్నారు. అమ్మ ఆరోగ్యం కోసం ఏం చేయాలో మరిన్ని విషయాలు తెలుసుకోవాలంటే యూట్యూబ్ లింక్ ను క్లిక్ చేయగలరు.

## చరిత్రలో ఈ రోజు జనవరి 23

- దేశ్ ప్రేమ్ దివస్ (నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదినం)
- శివసేన పార్టీ వ్యవస్థాపకుడైన బాల్ థాకరే జననం – 1926
- కమల్ నయన్ బజాజ్ జయంతి – 1915
- రామ్ గణేష్ గడ్కరీ (మరాఠీ కవి) మరణం – 1919
- నేతాజీ సుభాష్ చంద్ర బోసు కటక్ ఒరిస్సా లో జననం – 1897
- ప్రముఖ ప్రసూతి వైద్య నిపుణురాలు హిల్డా మేరీ లాజరస్ జననం – 1890
- ప్రముఖ ప్రసూతి వైద్య నిపుణురాలు హిల్డా మేరీ లాజరస్ మరణం – 1978
- హైదరాబాదు తొలి మహిళా మేయరు, జానంపల్లి కుముదినీ దేవి జననం - 1911

""అనుభవం మరియు శిక్షణ వలన ప్రవర్తనలో వచ్చే మార్పే అభ్యసనం" - బిల్ గేట్స్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## లక్ష్య సాధనకు స్పష్టమైన ప్రణాళిక అవసరం: సైకాలజిస్ట్ నెహ్రూ




జీవితంలో లక్ష్యమనే దృక్పథాన్ని పెట్టుకోవాలనే సంగతిని 73 శాతం మంది మరచిపోతున్నారని సీనియర్ సైకాలజిస్ట్, బిహేవియర్ అనలిస్ట్ పి. జవహర్ లాల్ నెహ్రూ అన్నారు. మనోమిత్ర కార్యక్రమంలో జీవిత లక్ష్యసాధన అనే అంశంపై సైకాలజిస్ట్ నెహ్రూ మాట్లాడుతూ చాలా మందిలో తమ జీవితం తమ అదుపులోనే ఉంది కాబట్టి లక్ష్యాన్ని పెట్టుకోవలసిన అవసరం లేదని అనుకుంటున్నారని పేర్కొన్నారు. కాని, స్పష్టమైన ప్రణాళికతో ఒక యజ్ఞంలా లక్ష్యాన్ని సాధించడానికి ప్రయత్నం చేయాలని అన్నారు. జీవితం నాది, బాధ్యత నాది, లక్ష్యం నాది అనే దిశగా ఆలోచించిన వ్యక్తి తన లక్ష్యానికి కావలసిన ప్రణాళికను వేసుకోగలరని అన్నారు. జ్ఞానం లక్ష్య సాధనకు ఎంతో సహాయపడుతుందని అన్నారు. దీనిలో భాగంగా జీవితంలో లక్ష్య సాధనకు అవరోధాలు లేని విధంగా ప్రణాళికను నేటి యువత చేసుకోవాలని, దానికి కఠోర పరిశ్రమ అవసరమని జవహర్ లాల్ నెహ్రూ సూచించారు. ముఖ్యంగా లక్ష్య సాధనకు ఆటంకాలుగా నిలుస్తున్న కొన్ని అలవాట్లను త్యజించాలని పేర్కొన్నారు.




- జాతీయ బాలికా దినోత్సవం
- ఇందిరా గాంధీ భారత ప్రథమ మహిళ ప్రధాని అయ్యారు – 1966
- ఫ్రెంచ్ గయానాలోని కౌరౌ నుండి ఇన్సాట్ -3 సి సిరీస్ ఉపగ్రహం ప్రయోగించబడింది – 2002
- ప్రముఖ సంగీతకారుడు, భారత రత్న గ్రహీత భీమ్‌సేన్ జోషి మరణం – 2011
- సుప్రసిద్ధ అణు శాస్త్రవేత్త హోమీ జహంగీర్ భాభా మరణం – 1966
- కలకత్తా విశ్వవిద్యాలయం స్థాపించబడింది – 1857
- విన్స్ టన్ చర్చిల్ మరణం (యుకె మాజీ ప్రధాని) – 1965
- జనగణమన గీతాన్ని జాతీయ గీతం గా భారత ప్రభుత్వం స్వీకరించింది – 1950

"అనుభవ ఫలితంగా నూతన ప్రవర్తనను పొందడం లేదా పాతప్రవర్తనను బలపరచడం లేదా బలహీన పరచడమే అభ్యసనం" – హెన్రీ పి. స్మిత్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## రైతుమిత్ర: లాభసాటిగా పుట్టగొడుగుల పెంపకం - సూచనలు



తెలంగాణలో ఉన్న వాతావరణానికి అనుకూలంగా పుట్టగొడుగుల పెంపకానికి కావాల్సిన యాజమాన్య పద్ధతులను వ్యవసాయ శాస్త్రవేత్త డా. బి. రాజేశ్వరి తెలియజేశారు. ఈ వారం టి - సాట్ నెట్వర్క్ నిర్వహించిన వ్యవసాయ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో లాభసాటిగా పుట్టగొడుగుల పెంపకం అనే అంశంపై మాట్లాడుతూ పుట్టగొడుగుల పెంపకం, విశిష్టత గురించి తెలిపారు. పుట్టగొడుగుల స్పాన్ తయారీ, పెంపకంలో వచ్చే సమస్యలు, వాటి నివారణ చర్యలు, యాజమాన్య పద్ధతులపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అదేవిధంగా పుట్టగొడుగుల పెంపకం పెరగడానికి కారణాలు, ఎలాంటి సమయంలో సాగు చేయాలో తెలిపారు. పుట్టగొడుగులో ఉండే విటమిన్స్, వాటి వినియోగం గురించి రైతులకు సలహాలు, సూచనలు అందించారు.

## చరిత్రలో ఈ రోజు జనవరి 25

- జాతీయ ఓటర్ల దినోత్సవం – 2011
- ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఇసి) ప్రారంభోత్సవం – 1950
- హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటు దినం – 1971
- జ్యోతిర్మాయ గంగోపాధ్యాయ ( బెంగాలీ విద్యావేత్త, స్త్రీవాది ) జయంతి – 1889
- మైఖేల్ మధుసూదన్ దత్తా (బెంగాలీ కవి) జన్మదినం – 1824
- లతా మంగేష్కర్, ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ కు భారత ప్రభుత్వం భారతరత్నను ప్రదానం చేసింది – 2001
- జాతీయ పర్యాటక దినోత్సవం
- మదర్ థెరీసా ను భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారంతో సత్కరించింది – 1980
- ప్రముఖ హేతువాది, మానవవాది ఎం.ఎన్.రాయ్ మరణం – 1954
- అమెరికా ప్రయోగించిన ఆపర్చ్యూనిటీ వ్యోమ నౌక అంగారక గ్రహం మీద క్షేమంగా దిగింది - 2004

"సరైన సమయంలో సంతోషం, తదానుభూతి చెందే సామర్థ్యమే విద్య" – ప్లాటో

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

## వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

జనవరి 28th Saagu Chattalu

04:00PM – 05:00PM

జనవరి 29th MANO MITHRA

04:00PM – 05:00PM

జనవరి 30th Aarogya Mithra

04:00PM – 05:00PM

జనవరి 31st Vyavasayam

04:00PM – 05:00PM

జనవరి 25th Spoorthy

11:00AM – 12:00PM



"సంపూర్ణ జీవనానికి ఆయత్తం చేయడమే విద్య" - స్పెన్సర్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| జనవరి 26th Rythumithra<br>04:00PM – 05:00PMజనవరి 27th Horticulture<br>04:00PM – 05:00PM<br><br>జనవరి 26 నుంచి ఫిబ్రవరి 01 వరకు VYAVASAYAM SPECIAL<br>05:00AM – 06:00AM<br><br>జనవరి 26 నుంచి ఫిబ్రవరి 01 వరకు OSMANIA UNIVERSITY<br>08:30AM – 10:00AM<br><br>జనవరి 26 నుంచి ఫిబ్రవరి 01 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>12:00PM – 01:00PM<br>03:00PM – 04:00PM<br><br>జనవరి 26 నుంచి ఫిబ్రవరి 01 వరకు<br>CURRENT AFFAIRS<br>01:30PM – 02:00PM | జనవరి 26 నుంచి ఫిబ్రవరి 01 వరకు SSC CONSTABLE GD<br>05:00AM – 05:30AM<br>05:30AM – 06:00AM<br>06:00AM – 06:30AM<br>06:30AM – 07:00AM<br>జనవరి 26 నుంచి ఫిబ్రవరి 01 వరకు<br>TG EAPCET 2026<br>07:00AM – 08:00AM<br>08:00AM – 09:00AM<br>జనవరి 26 నుంచి జనవరి 31 వరకు SIET 09:30AM - 10:00AM<br>10:00AM - 10:30AM<br>12:00PM - 12:30PM<br>01:30PM - 02:00PM<br>02:00PM - 02:30PM<br>03:00PM - 03:30PM<br>03:45PM - 04:15PM<br>ఫిబ్రవరి 01st AAROGYAMITHRA 11:00AM - 12:00PM<br>MANOMITHRA<br>12:00PM – 01:00PM |

Watch Live
YouTube Subscribe https://www.youtube.com/tsatnetwork
LIKE US ON facebook https://www.facebook.com/tsatnetwork
Follow us on X https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| జనవరి 26 నుంచి ఫిబ్రవరి 01 వరకు | ఫిబ్రవరి 01st – 01:00PM |
| CURRENT AFFAIRS | జనవరి 26 నుంచి ఫిబ్రవరి 01 వరకు |
| 01:30PM – 02:00PM | DR. BROAU 12:30PM – 01:30PM |
| జనవరి 26 నుంచి ఫిబ్రవరి 01 వరకు | జనవరి 26 నుంచి ఫిబ్రవరి 01 వరకు CURRENT AFFAIRS |
| DR. BRAOU | 03:10PM – 03:35PM |
| 02:00PM – 03:00PM | జనవరి 26 నుంచి ఫిబ్రవరి 01 వరకు |
| జనవరి 26 నుంచి ఫిబ్రవరి 01 వరకు | GS FOR ALL COMPETITIVE EXAMS |
| SSC CONSTABLE GD | 05:00PM - 05:30PM |
| 05:00PM – 05:30PM | 05:30PM - 06:00PM |
| 05:30PM – 06:00PM | 09:00PM - 09:30PM |
| 06:00PM – 06:30PM | 09:30PM - 10:00PM |
| 06:30PM – 07:00PM | జనవరి 26 నుంచి ఫిబ్రవరి 01 వరకు OSMANIA UNIVERSITY |
| జనవరి 26 నుంచి ఫిబ్రవరి 01 వరకు | 10:00PM – 11:30PM |
| TG EAPCET 2026 | ఫిబ్రవరి 01st |
| 07:00PM – 08:00PM | Spoorthy |
| 08:00PM – 09:00PM | 07:00PM – 08:00PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Md. Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation; B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live
YouTube Subscribe https://www.youtube.com/tsatnetwork
LIKE US ON facebook https://www.facebook.com/tsatnetwork
Follow us on X https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET